సాక్షి ప్రకాశం

మంగళవారం । 18 । ఏప్రిల్ । 2023



ఘనమైన రాత్రి షబ్-ఎ-ఖద్ర్

రంజాన్ మాసంలో 18వ తేదీ మంగళవారం వచ్చే షబ్-ఎ-ఖద్ర్ రాత్రి మరింత మహోన్నతమైనది. ఈ రోజే ఖురాన్ అవతరించిందని నమ్ముతారు. - 8లో..



పేదల గుండె ధైర్యం సీఎం జగన్

రాష్ట్రంలో పేదల గుండె ధైర్యం సీఎం జగన్ అని వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ భూమన కరుణాకరరెడ్డి అన్నారు. - 8లో..

గరిష్ఠం/కనిష్ఠం
39 /25

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. ఉక్కపోతగా ఉంటుంది.





ప్రచండ భానుడు తన ప్రతాపం చూపుతున్నాడు. ఏప్రిల్ ఆరంభంలోనే ఎండతీవ్రత చురుక్కుమనిపిస్తోంది. ఉదయం ఎనిమిది గంటల నుంచే సూర్యుడు భగ్గుమంటున్నాడు. వేసవి పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ కొన్ని చోట్ల 43 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. మరో వైపు రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. మధ్యాహ్నం ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఎండవేళ బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి.

మండే కాలం

- ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే 39 నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు
- పెరిగిన వేడి తీవ్రత వల్ల 45 డిగ్రీల ఎండగా భావన
- చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు అవసరం
- ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడి భగభగ
- మే నెలలో ఎండలపై ప్రజల్లో ఆందోళన
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

ఒంగోలు అర్బన్:

రోహిణీకార్తెకు రోళ్లు పగులుతాయట.. కానీ రోహిణీకార్తెతో సంబంధం లేకుండా రోళ్లు పగిలేలా ఉంది పెరుగుతున్న ఎండలను చూస్తుంటే. ఎండాకాలం ప్రారంభమైన ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. జిల్లా వ్యాప్తంగా 39 డిగ్రీల నుంచి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సోమవారం బేస్తవారిపేట మండలం పిటికాయగుళ్లలో 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా, మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెంలలో 42 డిగ్రీలు నమోదైంది. వారం రోజుల నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు తగ్గడం లేదు. ఎండల తీవ్రతతో వాతావరణంలో వేడి తీవ్రంగా పెరిగిపోయింది. దీంతో 45 డిగ్రీల ఎండగా ఉన్నట్లు అనిపిస్తోంది. వేడి గాలులు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో పనులపై బయట తిరిగే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పుడే ఎండలు ఇంతలా ఉంటే మే నెలలో ఏ విధంగా ఉంటాయోనని ప్రజలు ఆందోళన పడుతున్నారు.

పెరిగిన వేడి, వడగాల్పులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామ స్థాయి నుంచి కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రత్యేక చర్యలకు ఉపక్రమించారు. ఎక్కడికక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాల్లో కూడా పనులకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు కూడా ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం 11 గంటల లోపు బయట పనులు చేసుకుని ఇళ్లకు చేరుకోవాలని తిరిగి సాయంత్రం 4 గంటల తర్వాత బయటకు రావాలని వైద్య ఆరోగ్య శాఖతో పాటు అధి కారులు హెచ్చరిస్తున్నారు. తప్పనిసరై బయటకు రావాల్సి వస్తే గొడుగులు, టోపీలు వంటివి వినియోగించాలంటున్నారు. అంతేకాకుండా ముఖ్యంగా తాగునీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ వంటివి అందుబాటులో ఉంచుకుని బయటకు వస్తే డీ హైడ్రేషన్ నుంచి రక్షణ పొందవచ్చని సూచిస్తున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల మరింత జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉంది. ఎట్టి పరిస్థితిల్లో ఎండలో బయట తిరగకుండా చూసుకోవాలని, బయట తిరిగే ప్రజలు తల తిరిగినట్లుగా ఉన్నా, డీ హైడ్రేషన్ అయినట్లు సందేహం వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదిస్తే వడదెబ్బల నుంచి తప్పించుకోవచ్చు. శీతల పానీయాలకు దూరంగా ఉంటూ పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి తీసుకోవడం శ్రేష్టమని వైద్యులు సూచిస్తున్నారు. గత వారం నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో వేడి తీవ్రత పెరుగుతోంది. సరాసరి కనిష్ట ఉష్ణోగ్రత 30 డిగ్రీలు ఉండగా గరిష్టంగా 43 డిగ్రీలు జిల్లాలో నమోదయ్యాయి.



ఎండ తీవ్రతకు ఇలా..

ఎండ తీవ్రత సమయంలో బయటకు రావద్దు



పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఎండలు తీవ్రంగా ఉండే సమయంలో ప్రజలు బయట తిరగకుండా ఉండటం మంచిది. ఒకవేళ బయటకు రావాల్సి వచ్చినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ చర్యలతో పాటు సంస్థలు, సంఘాలు కూడా ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను అందుబాటులోకి తేవాలి. ఉపాధి పనులకు సంబంధించి కూలీలకు ఇబ్బంది లేకుండా తాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు పని వేళలు ఎండలు పెరిగేలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు వృద్ధులు, చిన్న పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

– కలెక్టర్ దినేష్ కుమార్

తల తిరిగినా, నోరు తడి ఆరిపోతున్నా వైద్యులను సంప్రదించాలి



ఎండ వేడి పెరుగుతున్న నేపథ్యంలో డీ హైడ్రేషన్ కావడంతో పాటు వడదెబ్బ తగిలే అవకాశం ఉంది. తల తిరిగినా, నోరు తడి ఆరిపోతున్నట్లు ఉన్నా అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలి. వడదెబ్బను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం జరగవచ్చు. ఎండ సమయంలో బయటకు వెళ్లకుండా ఉంటే మంచిది. ఒక వేళ వెళ్లాల్సి వచ్చినా తాగునీరు, మజ్జిగ, పండ్ల రసాలు వంటివి ఎక్కువ మోతాదులో తీసుకుంటే డీ హైడ్రేషన్‌ను తగ్గించుకోవచ్చు.

– ప్రొఫెసర్ సాల్మన్‌రాజు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్

వైభవంగా స్వామి వారికి చక్రస్నానం



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు

మార్కాపురం టౌన్: లక్ష్మీచెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి అర్చకులు చక్రస్నానం చేయించారు. హంస వాహనం పై స్వామివారు నాలుగు మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేదమంత్రోచ్చారణ మధ్య చక్రస్నానాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈఓ శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు పెనుమార్ల సురేష్ బాబు, నాలి కొండయ్య యాదవ్, బొడిచెర్ల సుజాత అర్జున్‌రావు, భూదేవి, మల్లేశ్వరి, శ్రావణి, మహలక్ష్మి, ప్రధాన అర్చకులు అప్పనచార్యులు పాల్గొన్నారు. పగలు ఉత్సవంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి రామడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి పల్లకి మోస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

న్యూస్‌రీల్

24 నుంచి 27 వరకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

ఒంగోలు అర్బన్: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం 2023ను పురస్కరించుకుని ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు ఎన్టీఆర్ కళాపరిషత్‌లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు గ్రామ స్వరాజ్య సాధన సమితి అధ్యక్షుడు జీ వీరభద్రాచారి తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గ్రామ స్వరాజ్య సాధనతో పాటు ప్రజాస్వామ్యం మరింత పటిష్టమవుతోందన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, బాలినేని శ్రీనివాసరెడ్డి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌లతో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. దీనిలో ప్రతిభ కనబరిచిన ఎంపీడీవోలు, ఈఓపీఆర్‌డీలు, కార్యదర్శులు, ఇంజినీర్‌లకు అతిథుల చేతులమీదుగా ఉత్తమ పంచాయతీ సేవా పురస్కారాలు అందజేస్తారని తెలిపారు.

ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నేడు జాబ్‌మేళా

- ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ భరద్వాజ్

ఒంగోలు అర్బన్: జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు నేడు పలు కంపెనీల సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ భరద్వాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని రిలయన్స్ ట్రెండ్స్‌లో స్టోర్ మేనేజర్ పోస్టులు 15, కుటుంబ కేర్ (ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్)లో ప్రామోటర్ పోస్టులు 20, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేల్స్ మేనేజర్ పోస్టులకు సంబంధిత కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తగిన విద్యార్హతల ధ్రువపత్రాలతో జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు.

కర్ణాటక యాత్రను సద్వినియోగం చేసుకోండి

- ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్‌పర్సన్ బత్తుల సుప్రజ



కరపత్రికను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్‌పర్సన్ బత్తుల సుప్రజ

సింగరాయకొండ: ఏపీఎస్ ఆర్టీసీ కందుకూరు డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కర్ణాటక యాత్రను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 5 రోజుల పాటు జరిగే యాత్రలో 18 పుణ్యక్షేత్రాలను చూడవచ్చని రూ.6 వేల టికెట్ ధర నిర్ణయించామన్నారు. ఈనెల 21వ తేదీ రాత్రి 8 గంటలకు కందుకూరు డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరుతుందన్నారు. ఈ సందర్భంగా యాత్ర వివరాలను తెలిపే కర పత్రికను ఆమె ఆవిష్కరించారు. డిపో మేనేజర్ పెద్దన్నశెట్టి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా బోట్లు, మత్స్యకారుల సర్వే

- వైఎస్సార్ మత్స్యకార భరోసాపై సర్వే చేసిన వైనం

ఒంగోలు సబర్బన్: జిల్లా వ్యాప్తంగా సముద్ర తీర ప్రాంతాల్లో సముద్రంలో వేటకు సంబంధించిన బోట్లు, వేట వెళ్లే మత్స్యకారుల గుర్తింపు కోసం సోమవారం సర్వే చేపట్టారు. జిల్లా మత్స్యశాఖ జేడీ ఆవుల చంద్ర శేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ మత్స్యకార భరోసా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ సర్వే చేపట్టారు. జిల్లాలో 29 ల్యాండింగ్ సెంటర్ల ద్వారా ఈ వైఎస్సార్ మత్స్యకార భరోసా లబ్ధిదారుల గుర్తింపుతో పాటు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. మే నెలలో వైఎస్సార్ మత్స్యకార నగదు బదిలీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది.



కొత్తపట్నంలో బోట్లు, మత్స్యకారులను సర్వే చేస్తున్న జిల్లా మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర రెడ్డి

సంక్షేమ పాలన జగనన్నకే సాధ్యం



మహిళతో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

- మంత్రి ఆదిమూలపు సురేష్

పెద్దారవీడు: రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని, ఆయన పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండలంలోని చట్లమిట్ల గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి అనుమతితో ×మా నమ్మకం నువ్వే జగన్‌× స్టిక్కర్‌ను గోడలపై, సెల్‌ఫోన్లపై అతికించి కరపత్రాలు పంపిణీ చేశారు. సీఎం జగనన్న పాలన ఎలా ఉందని, పథకాల అమలుపై అభిప్రాయాలు నమోదు చేశారు. సీఎం జగనన్న ఉంటేనే మాకు సంక్షేమ పథకాలు అందుతాయని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటింటా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట చెప్పారంటే చేస్తారని అన్నారు. నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ప్రతి సంక్షేమ పథకం ద్వారా ప్రజలు నేరుగా ఆర్థిక లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే పార్టీలకతీతంగా అందరికీ న్యాయం చేయాలని చెబుతూ రాష్ట్రంలో ఆదర్శవంతమైన రాజకీయాలకు తెర తీశారని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో తిరిగి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. సీఎం జగనన్న సంక్షేమ పాలన దెబ్బకు పారిపోయిన ప్రతిపక్షాలు ఎన్నికలు దగ్గర పడేసరికి ప్రజలను మోసం చేసేందుకు పగటి వేషగాళ్లుగా ఓటర్ల ముందుకు వస్తున్నారని, వారి మాయమాటల్లో పడి సంక్షేమ పాలనను దూరం చేసుకోవద్దని సూచించారు. సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ల ద్వారా పార్టీలకతీతంగా అందరికీ నేరుగా పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ ఏర్వ అల్లూరమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, తిరుమలనాథస్వామి ఆలయ చైర్మన్ దుద్దెల వెంకటరెడ్డి, సర్పంచులు పొందుగుల వెంకటరెడ్డి, మూల రమణారెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సొంటి నాగార్జునరెడ్డి, నాయకులు గోదాపు వెంకటేశ్వరరెడ్డి, కుందురు సత్యనారాయణరెడ్డి, రాచగొర్ల పిచ్చయ్య, మూల సత్యనారాయణరెడ్డి, బలుసుపాటి నాగరాజు, వజ్రాల ఆదిరెడ్డి, గాలి రమణారెడ్డి, సుబ్బయ్య, బొచ్చు వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అండర్ 23 క్రికెట్ జట్టుకు ప్రాబబుల్స్ ఎంపిక



రావినూతలలో అండర్-23, సీనియర్ క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ కార్యదర్శి, కోచ్‌లు

మేదరమెట్ల: ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలోని రావినూతల ఆర్ఎస్‌సీఏ స్టేడియంలో సోమవారం బాలుర అండర్-23 క్రికెట్ పోటీలకు గాను క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ ఎంపిక కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి మొత్తం 35 మంది క్రీడాకారులు హాజరుకాగా వీరిలో 25 మందిని ఎంపిక చేశారు. ఈనెల 19వ తేదీ ఎంపికైన క్రీడాకారులకు క్రికెట్ పోటీలను నిర్వహించి వీరిలో 16 మందితో జట్టును ఖరారు చేస్తారని అసోసియేషన్ కార్యదర్శి కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. ఎంపికైన సీనియర్ క్రికెట్ జట్టు 21వ తేదీ కృష్ణాజిల్లా మూలపాడు క్రికెట్ గ్రౌండ్స్‌లో సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల టీ 20లో, అండర్-23 క్రికెట్ జట్టు 26వ తేదీన జరిగే పోటీల్లో పాల్గొంటుందని కార్యదర్శి తెలిపారు. ఈ ఎంపికలో కోచ్‌లు కే.సుధాకర్, పీ.బాబురావు సంయుక్త కార్యదర్శి బీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆశలు ఫలించిన వేళ..


పొన్నలూరు: ఉపాధ్యాయుడిగా పిల్లలకు చదువు చెప్పాలని ఆయన ఎన్నో కలలు కన్నారు. ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించారు. కానీ గత ప్రభుత్వాల నిర్వాకంతో కొలువుకు దూరమయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలవతో 23 ఏళ్ల తరువాత ప్రభుత్వ ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టారు. పొన్నలూరు మండలం పెరికపాలెం ప్రాథమిక పాఠశాల్లో 1998 డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఎంపికైన మతుకుమల్లి మనోహర్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. 1998లోనే ఉపాధ్యాయుడిగా ఎంపికైనా నియామకాలు మాత్రం జరగకపోవడంతో ఉద్యోగం కోసం ఎదురు చూస్తూ మనోహర్ జీవితంలో 23 ఏళ్లు గడిచిపోయాయి. అయితే కుటుంబ జీవనం కోసం నెల్లూరు జిల్లా కావలి ప్రాంతంలో జర్నలిస్టుగా పని చేశారు. ఆ తరువాత హైదరాబాద్ నగరానికి చేరుకుని కాలమిస్ట్‌గా వివిధ దిన పత్రికల్లో, సినీ పత్రిక జర్నలిస్టుగా జీవితాన్ని కొనసాగిస్తూ వచ్చారు. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రజా సంకల్పయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తాజాగా వారికి ఉద్యోగాలు ఇచ్చారు. ఆ జాబితాలోనే చోటు దక్కించుకున్న మనోహర్ ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నియమితులైన మనోహర్‌కు సహచర ఉపాధ్యాయులు, గ్రామస్తులు, నాయకులు అభినందనలు తెలియజేశారు.



విధుల్లో చేరిన మొదటి రోజు పాఠశాల విద్యార్థులతో మనోహర్

సమస్యల పరిష్కారంలో అలసత్వం తగదు





స్పందనలో అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ శ్రీనివాసులు, అధికారులు

- స్పందన అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సూచించారు. సోమవారం స్పందన భవనంలో స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యాక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారాలు చేయాలన్నారు. మొక్కుబడిగా పరిష్కారం చేయడం వలన సమస్యలు తిరిగి పునరావృతం అవతున్నాయన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా సహేతుకమైన పరిష్కారాలు చేయాలని ఆదేశించారు. తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించి ఫోన్ ద్వారా ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకుని సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. దీనిలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, డీఆర్ఓ ఆర్ శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, చెన్నయ్య, ఉమాదేవి, హెలా షారోన్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

- త్రిపురాంతకం మండలం రాఘసముద్రానికి చెందిన పెదవెంకటయ్య డయల్ యువర్ కలెక్టర్‌కు ఫోన్‌చేసి తమ ప్రాంతంలో తాగు, సాగు నీటి ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా తనకు వంశపారపర్యంగా లభించిన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
- బేస్తవారిపేట మండలం పలకలవీడు గ్రామానికి చెందిన సీహెచ్ రంగమ్మ తనకు వికలాంగురాలైన 9 ఏళ్ల కుమార్తె ఉందని ఆమెకు పింఛన్ రావడం లేదని కలెక్టర్‌కు తెలిపింది. సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే వేలిముద్రలు, ఐరిష్ కూడా నమోదు కావడం లేదని కలెక్టర్‌కు వివరించింది. స్పందించిన కలెక్టర్ మొబైల్ ఓటీపీ ద్వారా సదరం సర్టిఫికెట్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
- రామసముద్రానికి చెందిన గోపిరెడ్డి తనకు జలకళ ఎక్విప్‌మెంట్ ద్వారా నీరు రావడం లేదని ఫిర్యాదు చేశారు. పరిశీలించి తన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ అందజేశారు.

ఎస్పీ స్పందనకు 112 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ మలికా గర్గ్

ఒంగోలు టౌన్: ఒంగోలులోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో ఉద్యోగం ఇప్పిస్తానని సింగరాయకొండకు చెందిన జగన్మోహన్ అనే వ్యక్తి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.50 వేల చొప్పున వసూలు చేసి మోసం చేశాడని పీసీపల్లి మండలానికి చెందిన ఎం.మహేష్ జిల్లా ఎస్పీ మలికా గర్గ్‌కు ఫిర్యాదు చేశాడు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీని కలిసి గోడు వెళ్లబోసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

★ ఒంగోలులోని ఇందిరమ్మ కాలనీలో ప్లాట్ ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద రూ.88,500 వసూలు చేసి మొండి చేయి చూపాడని నగరానికి చెందిన శంకర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. తిరుపతిరావు, సత్యారెడ్డి అనే వ్యక్తులు తమకు ప్లాట్ ఇప్పిస్తానని నమ్మబలికి పలుమార్లు డబ్బు తీసుకున్నారని ఎస్పీ ఎదుట వాపోయారు.

★ అదనపు కట్నం కోసం భర్త, కుటుంబ సభ్యులు కలిసి తనను వేధిస్తున్నారని పామూరుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.

స్పందనలో మొత్తం 112 మంది ఎస్పీని కలిసి వివిధ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన ఎస్పీ బాధితులతో మాట్లాడి సమస్య పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. సివిల్, భూ వివాదాలు, ఆర్థిక తగాదాలు, అత్తారింటి వేధింపులపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎస్పీ చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డీఎస్పీ డీఎస్పీ బి.మరియదాసు, డీటీసీ డీఎస్పీ రామకృష్ణ, ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాసరావు, ఐసీసీఆర్ సీఐ దుర్గాప్రసాద్, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED MANAGER'S
Salary : 25000 (Fixed Salary)
Qualification :
Degree, B.Tech, MBA
Freshers also Can Apply
Age: 28 - 45 Yrs. Male/Female
Interview Dates:
19, 20, 21st April 2023
Daily Moring at 10 am
BAJAJ ALLIANZ LIFE INSURANCE COMPANY
Guptha's Square, B Block, 4th Floor, Ongole.
Contact Number: +91 75692 30236

సాక్షి క్లాసిఫైడ్స్

VEHICLE FOR SALE

■కండిషన్‌లోని కాలేజీబస్సులు మహేంద్ర మోడల్ 2011-40 సీట్లు, 2012- 30 సీట్లు, 2013 - 40 సీట్లు, అశోక్ లైలాండ్ 3 బస్సులు మోడల్ 2014 - 50 సీట్లు అమ్మబడును. సెల్: 93966 96668. [N-1231407]

PARAMEDICAL

■B.Sc Nursing,BPT & Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-490]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సం॥ ✆ 96590 57777. [O-787115]

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781957]

Wanted

■శ్రీసరస్వతి శిశుమందిర్ (E/M) స్కూల్ - ఒంగోలు నందు నర్సరీ to 7 th క్లాస్ లకు అన్ని సబ్జెక్టులకు టీచర్లు కావలెను, మరియు నాన్ టీచింగ్ (P.E.T) + కంప్యూటర్స్, జీతం : 10 వేలు/అపైన. Q: డిగ్రీ+ B.Ed/ B.Ed+ కంప్యూటర్. ఇంటర్వ్యూ తేది: 16-04-2023 10AM to 4PM. మీ పూర్తి బయోడేటాతో సంప్ర॥ ✆ 9885185746, 94907 29772, 99638 44148 [O-787117]

■SLE - Rice Mart, ఒంగోలుకు స్టోర్ మేనేజర్స్, ట్యాలీ తెలిసిన అకౌంటెంట్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరి బాయ్స్, అప్పి ఆటో డ్రైవర్స్ కా॥ లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 93983 75100 [O-787170]

■మార్టూరు శ్రీశారదానికేతన్ పబ్లిక్ స్కూల్ CBSE నందు అనుభవం కలిగిన టీచర్స్ M.Sc ఫిజిక్స్-1, B.Sc, B.Ed ఫిజికల్ సైన్స్-1 M.A, B.Ed ఇంగ్లీష్-1, ఎకనామిక్స్-1, B.A. B.Ed ఇంగ్లీష్-2, తెలుగు-1, M.Sc B.Ed మ్యాథ్స్-1 M.Com or MBA అకౌంటెన్సీ-1, హాస్టల్ వార్డెన్-1(మగ) అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్-1 కావలెను. ✆ 9100463624, 8500144199. [O-787203]

■ఒంగోలు, కర్నూల్‌రోడ్‌లో గల శ్రీరత్నశ్రీ మెడికల్ షాప్ నందు పనిచేయుటకు న్యూ & అనుభవం కలిగిన సేల్స్‌బాయ్స్ వెంటనే కావలెను. మంచి జీతం కలదు. సం॥ ✆ 99665 81651. [O-787113]

■ఒంగోలులో ప్రముఖ Benlg ఎలక్ట్రిక్ స్కూటర్ / బైక్ షోరూమ్ నందు అనుభవం గల సేల్స్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్స్ (ITI/E.E.E / మెకానికల్) వెంటనే కావలెను. సం॥ ✆ 93467 95196 [O-787116]

■నెల్లూరు జిల్లా ప్రముఖ పవర్ ప్లాంట్‌లో పని చేయుటకు సెక్యూరిటీ స్టాఫ్ కావలెను. 1.Ex-Army గార్డులు- 8గం॥. జీతం:32,600. Age: 50 లోపు. 2.Civil సెక్యూరిటీ గార్డులు- 8గం॥. జీతం:15,500. Age-40 లోపు. ఉచిత ఏసీ వసతి కలదు. 7730944033, 9408208995. [NA-5498]

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785740]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ కాల్ చేయండి. 9573633520, 9059633520 [M-1190671]

■మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 7815811791 [G-785743]

■హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K-18K, విజయవాడ ఫోన్ : 9640528899, 9640648899 [HA-57]

■ఉచిత రెండు నెలల హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల ఫ్రీ యూనిఫామ్ బుక్స్ కంప్యూటర్ కోర్సులు ఫ్రీ వసతి భోజనం ప్రముఖ స్టార్ హోటల్స్‌లో ఉద్యోగాలు ఒక సం॥ తరువాత విదేశాలలో ప్లేస్‌మెంట్ అ:10, వ: 18-30సం॥ 9393480149, 8919170674 [G-754739]

■ప్రైవేట్ మినీ బ్యాంక్‌లలో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం: మర్కాపురం రోడ్, కందులపురం(V), కంభం(M), ప్రకాశం జిల్లా సంప్ర॥ 9704013331 [W-785520]

■Wanted Marketing Consultants for a reputed Educational Institution in Vijayawada. Attractive commission of Rs. 7500/- to Rs. 10000/- per admission. Contact Ph: 9390446303 [HA-623]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

www.sakshi.com

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

ఘనమైన రాత్రి
షబ్-ఎ-ఖద్ర్

నేడు నమాజుల కోసం మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు

ఒంగోలు టౌన్: ఏడాదిలోని పన్నెండు నెలల్లో రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది. ఈ మాసంలోని 30 రోజుల్లో షబ్ ఎ ఖద్ర్ రాత్రి మరింత మహోన్నతమైనది. ఈ రోజునే దివ్య గ్రంథం ఖురాన్ అవతరించిందని ముస్లింలు బలంగా నమ్ముతారు. రంజాన్ మాసంలో 26వ ఉపవాసం, 27వ రాత్రి షబ్ ఎ ఖద్ర్ చేసుకుంటారు. దీనిని లైలతుల్ ఖద్ర్, జగ్నే కి రాత్, బడీ రాత్ అని కూడా పిలుస్తుంటారు. మన తెలుగునాట జాగారం అని పిలుస్తారు. జగ్నేకి రాత్ అంటే మేలుకొని ఉండే రాత్రి అని అర్థం. ఇది వేయి రాత్రుల కంటే ఘనమైనదని చెబుతారు. మంగళవారం జగ్నేకి రాత్ నిర్వహించుకునేందుకు ముస్లింలు విస్తృత ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఒంగోలు నగరంలోని 32 మసీదులతోపాటు జిల్లాలోని 480 మసీదుల్లో ప్రత్యేక నమాజుల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దాదాపుగా మసీదులన్నిటినీ రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఆరాధనలతో జాగారం

యావత్ మానవాళికి దిశానిర్దేశం చేసిన పవిత్రమైన ఖురాన్ గ్రంథం అవతరించిన రాత్రి కనుక ఈ రాత్రికి ముస్లింలు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. కొత్త దుస్తులు ధరించి పండగ చేసుకుంటారు. రాత్రంతా ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారు. పవిత్ర ఖురాన్‌ను పఠిస్తారు. తజ్బీ, నఫిల్ నమాజులు చదువుతారు. ముఫ్తీలు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేస్తారు. ఖురాన్‌లోని విషయాలను, ప్రవక్త మొహమ్మద్ జీవిత విశేషాలను తెలియజేస్తారు. రాత్రంతా పూర్తిగా అల్లా ఆరాధనలో నిమగ్నమౌతారు. అత్యంత భక్తి శ్రద్ధలతో దువా చేస్తారు. ఈ రాత్రి చేసే దువాను అల్లా ఆలకిస్తాడని విశ్వసించే ముస్లింలు తమ పాపాలను క్షమించమని వేడుకుంటారు. సబ్ ఎ ఖద్ర్ రోజున చేసే ప్రార్థనలకు వేయి రాత్రుల పుణ్యం లభిస్తుందని చెబుతారు. పేద ముస్లింలకు దానాలు చేస్తారు. రంజాన్ పండగకు మూడు, నాలుగు రోజులు ముందుగా వచ్చే ఈ రాత్రంతా ముస్లింల నివాసాలు మేలుకునే ఉంటాయి. చిన్నారులతోపాటు మహిళలు, వృద్ధులు కూడా ప్రార్థనల్లో పాల్గొంటారు.



ప్రార్థన సమయంలో మార్పులు

సాధారణ రోజుల్లో ఇషా నమాజ్ కోసం రాత్రి 8 గంటల సమయంలో అజా ఇస్తారు. కానీ షబ్ ఎ ఖద్ర్ రోజున మాత్రం రాత్రి 9.30 గంటల తర్వాత అజా ఇస్తారు. 10 నుంచి 10.30 గంటల వరకు ముస్లింలు సామూహికంగా నమాజ్‌లు ఆచరిస్తారు.



పేదల గుండె ధైర్యం సీఎం జగన్



మాట్లాడుతున్న రీజినల్ కోఆర్డినేటర్ భూమన కరుణాకర్‌రెడ్డి



సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు

టంగుటూరు(కొండపి): రాష్ట్రంలో పేదల గుండె ధైర్యం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. టంగుటూరులో నిర్వహించిన కొండపి నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణుల సమావేశంలో భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. గతంలో ఏ సీఎం చేయని విధంగా రాష్ట్రంలో పేదలకు 2,25,000 కోట్ల రూపాయలను అవినీతికి తావులేకుండా నేరుగా అందించినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. ప్రపంచంలోని గొప్ప మేధావులు చెప్పిన విధంగా సామాన్యునికి మేలు జరిగేలా ఆచరణలో చూపిన దార్శనికుడు సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. జగనన్నను మళ్లీ అధికారంలోకి తీసురావాల్సిన బాధ్యత మనదేనన్నారు. మరో ఆలోచనకు తావులేకుండా వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ.. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు వైఎస్సార్ సీపీలో సముచిత గౌరవం దక్కిందన్నారు. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం తప్ప చేసింది శూన్యమన్నారు. సీఎంకు ఇష్టమైన వ్యక్తి వరికూటి అశోక్‌బాబు అని, అందుకే ఆయన మాతృమూర్తి అంత్యక్రియలకు హాజరయ్యారన్నారు. కొండపి నియోజకవర్గంపై సీఎం ప్రత్యేక దృష్టి ఉందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కొండపి ఇన్‌చార్జి అశోక్‌బాబు మాట్లాడుతూ.. కలిసికట్టుగా పనిచేద్దామని నియోజకవకవర్గంలో పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం కోఆర్డినేటర్లు ఆరు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో మండలాల వారీగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

సంయమనం పాటించండి

● వైపాలెంలో ఇరువర్గాలకు మంత్రి సురేష్ సూచన



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: వైపాలెంలో ఆర్చి ఏర్పాటు విషయమై ఘర్షణకు దిగిన ఇరువర్గాలు సంయమనం పాటించాలని మంత్రి ఆదిమూలపు సురేష్ హితవు పలికారు. కుల, మత, వర్గాలకు అతీతంగా సత్సంబంధాలు కలిగిఉన్న మనమంతా అన్నదమ్ముళ్లలా మెలగాలని అన్నారు. స్థానిక కొలుకుల రోడ్డులోని ఇశ్రాయిల్‌పేట వద్ద ఆర్చి ఏర్పాటు చేసుకునే విషయంపై ఆదివారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా పలువురు గాయపడ్డారు. సున్నితమైన విషయం కావడంతో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఇరువర్గాల మధ్య శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతుమాధవన్, డీఎస్పీ కిషోర్‌కుమార్, తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి ఇరువర్గాల పెద్దలతో సమస్యపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. శాంతి, సౌభ్రాతృత్వానికి యర్రగొండపాలెం ప్రాంతం పెట్టింది పేరని, అటువంటి ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనను ఆసరాగా తీసుకుని రాజకీయాలు చేయవద్దని, విభేదాలు సృష్టించవద్దని రాజకీయ నాయకులు, కుల సంఘాలను కోరారు. అనవసరమైన విశ్లేషణ చేయవద్దని, వాస్తవాలను యదాతథంగా చూపాలని మీడియాను కోరారు. ఈ విషయంలో బయటి వ్యక్తుల ప్రమేయం అవసరం లేదని, అనుకోకుండా తలెత్తిన ఈ సమస్యను తామందరం కలిసి మూడు రోజుల్లోగా పరిష్కరించుకుంటామన్నారు. సోమవారం ఇరువర్గాల మధ్య చర్చలు ఫలించాయని చెప్పారు. చర్చల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఇరువర్గాలకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి



జగనన్న కాలనీల పురోగతిపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి కనిపించాలని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనంలో హౌసింగ్, డీఆర్‌డీఏ, మెప్మా అధికారులతో సమావేశం నిర్వహించారు. డివిజన్, అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా ఇళ్ల నిర్మాణాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉగాది నాటికి కేటాయించిన లక్ష్యంలో 93 శాతం పనులు పూర్తయినట్లు కలెక్టర్‌కు అధికారులు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా స్టేజ్ కన్వర్షన్ పనుల్లో వారంలోపు 50 శాతానికి పైగా పురోగతి ఉండాలన్నారు. పట్టాలు పొందిన వారిలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉంటే గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందిచాలన్నారు. వివరాలను యాప్‌లో నమోదు చేయడంతోపాటు అందిన డబ్బును ఇళ్ల నిర్మాణాలకు వినియోగించేలా చూడాలన్నారు. మిరప, పొగాకు పనుల కోసం వలస వెళ్లిన వారు స్వగ్రామాలకు వస్తున్నారని, ఆసరా నిధులు కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయినందున ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఉద్దేశపూర్వకంగా నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి వారి పట్టాలు రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవాలన్నారు. లేఔట్లలో విద్యుత్, తాగునీటి సదుపాయాలతోపాటు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ పేరయ్య, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మెప్మా పీడీ రవికుమార్, హౌసింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

వెంటాడిన ఆపద!

● టైరు పేలి పొలాల్లోకి దూసుకెళ్లిన బైక్
● ఆస్పత్రికి తరలిస్తుండగా బోల్తా పడిన ఆటో
● తృటిలో తప్పించుకున్న యువకుడు



చికిత్స పొందుతున్న ఫయాజ్

పామూరు: ఓ యువకుడిని వరుస ప్రమాదాల రూపంలో మృత్యువు వెంటాడింది.! కాలికి తీవ్రగాయాలైన ఆ యువకుడు అదృష్టవశాత్తూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటనలు పామూరు మండలంలో సోమవారం పది నిమిషాల వ్యవధిలో చోటుచేసుకున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. పామూరు మండలంలోని వీరభద్రాపురం గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్ వ్యక్తిగత పని మీద తన బైక్‌పై పామూరు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుమ్మనంపాడు లేఔట్‌కు సమీపంలో 565 జాతీయ రహదారిపై బైక్ ముందు టైరు పేలి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఫయాజ్‌కు ఎడమకాలు విరిగింది. వెనుకే వస్తున్న వారు గమనించి క్షతగాత్రుడికి సపర్యలు చేశారు. పడమటి కట్టకిందపల్లె నుంచి పామూరు వెళ్తున్న ఇమ్రాన్‌బాషా ఆటోలో ఎక్కించి ఆస్పత్రికి పంపారు. అక్కడి నుంచి 5 కి.మీ వెళ్లిన తర్వాత మోట్రావులపాడు-గోపాలపురం గ్రామాల మధ్య ఎండ దెబ్బకు డ్రైవర్‌కు కళ్లు బయర్లు కమ్మడంతో ఆటో రోడ్డు మార్జిన్‌లో పల్టీకొట్టి నిలబడింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న క్షతగాత్రుడు ఫయాజ్ కాలికి మళ్లీ గాయాలవడంతోపాటు చాతీ భాగం బలంగా నొక్కుకుంది. ఆటో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. క్షతగాత్రుడిని మొదట ఆటోలో ఎక్కించిన వారే రెండోసారి కూడా మరో ఆటోలో ఎక్కించి పామూరు సీహెచ్‌సీ వైద్యశాలకు పంపారు. ఫయాజ్‌కు ప్రాణాపాయం లేదని, తీవ్ర గాయాలయ్యాయని డాక్టర్లు తెలిపారు.

ప్రతిరోజూ గృహ సందర్శనలు చేయాలి

ఒంగోలు అర్బన్: ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 15 గృహాలను ప్రతిరోజూ సందర్శించాలని డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి సంబంధిత ఆరోగ్యాధికారులు, సూపర్‌వైజర్లకు సూచించారు. సోమవారం స్థానిక స్పందన భవనంలో 38 పీహెచ్‌సీల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాలతో పౌష్టికాహారం, అనీమియా వ్యాధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ డైట్ సర్వేలో ఆహారపు విలువలు నమోదు చేయాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుమలరావు, డీసీటీవో సురేష్‌కుమార్, ఇతర అధికారులు మాధవీలత, వాణిశ్రీ, పద్మజ, భగీరధి, సుగుణమ్మ, శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దగ్గుమాటి



దగ్గుమాటి వెంకట నరసారెడ్డి

ఒంగోలు టౌన్: ఒంగోలు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దగ్గుమాటి వెంకట నరసారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ గుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డెకాయిట్ యాక్ట్‌కి సంబంధించిన కేసులను ఆయన వాదించనున్నారు. ఈ పదవిలో దగ్గుమాటి మూడేళ్లపాటు కొనసాగనున్నారు. జరుగుమల్లి గ్రామానికి చెందిన దగ్గుమాటి సీఎస్సార్ శర్మ కాలేజీలో బీఎస్సీ చదివారు. నెల్లూరు వీఆర్ లా కాలేజీ బీఎల్ పూర్తి చేశారు. 1995లో ఒంగోలు జిల్లా బార్ అసోసియేషన్‌లో ఎన్‌రోలై న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

సత్తా చాటిన గుంటూరు జిల్లా ఎడ్లు

బేస్తవారిపేట: మండలంలోని వంగపాడులో కళ్యాణ రామస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. గుంటూరు జిల్లా పత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎడ్లు 2,709 అడుగులతో ప్రథమ స్థానం, యర్రగొండపాలెం మండలం గొలవిడిదికి చెందిన శ్రీనివాసరెడ్డి, వెన్నా గోపాల్‌రెడ్డి ఎడ్లు 2200 అడుగులతో ద్వితీయ, వైఎస్సార్ జిల్లా కలసపాడు మండలంలోని మామిళ్లకు చెందిన బట్టబోతుల శంకరయ్య ఎడ్లు 2181 అడుగులతో తృతీయ, వైఎస్సార్ జిల్లా దువ్వూరు మండలం పెద్దజొన్నవరం కాకి యుగంధర్ ఎడ్లు 2000 అడుగులతో నాలుగో, కొమరోలు మండలం అలసందలపల్లె బిజ్జం నారాయణరెడ్డి ఎడ్లు 2000 అడుగులతో ఐదో, వైఎస్సార్ జిల్లా పుల్లారెడ్డిపల్లెకు చెందిన వై.జనార్దన్‌రెడ్డి, రాచకొండ గురవయ్య ఎడ్లు 1971 అడుగులతో ఆరో స్థానంలో నిలిచాయి. గెలుపొందిన ఎడ్లకు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలను దాతలు పంపిణీ చేశారు.

పురుగు మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య



మృతి చెందిన కోటేశ్వరరావు

కొత్తపట్నం: పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామానికి చెందిన కలికాయ కోటేశ్వరరావు(70) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఆయనకు మద్యం తాగే అలవాటుంది. సోమవారం ఉదయం మద్యంలో నవక్రాన్ పురుగు మందు కలిపి తాగాడు. కొద్దిసేపటికే స్పృహ తప్పి పడిపోవడంతో బంధువులు గమనించి 108 అంబులెన్స్‌లో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోటేశ్వరరావు మృతి చెందాడు. కుమారుడు రవికుమార్ ఫిర్యాదు, ఒంగోలు జీజీహెచ్ నుంచి వచ్చిన రిపోర్టు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాంబశివరావు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఎన్నిక



గురునాథం

మార్కాపురం టౌన్: ఏపీ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడిగా మార్కాపురం పట్టణానికి చెందిన టి.గురునాథం, ప్రధాన కార్యదర్శిగా కల్పన నియమితులైనట్లు జిల్లా కార్యదర్శి డీకే ఎం రఫీ సోమవారం తెలిపారు. మార్కాపురంలో జిల్లా మహాసభల అనంతరం నూతన కమిటీని ఎన్నుకునట్లు చెప్పారు. ఉపాధ్యక్షులుగా సుబ్బలక్ష్మి, హనుమంతరావు, రత్తమ్మ, రత్నకుమారి, సహాయ కార్యదర్శులుగా పుల్లమ్మ, బాల నాగమ్మ, లక్ష్మి, మంజూవాణి, కోశాధికారిగా స్వాతితో పాటు పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకునట్లు తెలిపారు.

27న హెచ్‌సీఎల్ జాబ్‌మేళా

ఒంగోలు టౌన్: 2021, 2022, 2023 సంవత్సరాలలో ఎంపీసీ గ్రూపుతో ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ సమాచార సాంకేతిక అకాడమీ ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో కార్యాలయ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగరంలోని శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో ఉదయం 8.30 గంటలకు జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. ముందుగా బీఐటీ.ఎల్వై/టెక్బీ22 అనే లింకు ద్వారా రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు కెరీర్ అప్టిట్యూట్ టెస్ట్ నిర్వహిస్తారని, అందులో నెగ్గిన వారిని తదుపరి రౌండుకు ఎంపిక చేస్తారని తెలిపారు. క్యాట్ పూర్తయిన తర్వాత నిర్దేశిత అంశంపై వ్యాసరచన ఉంటుందని, అందులో ఎంపికైన వారు హెచ్ఆర్ ఇంటర్వ్యూకు అర్హత పొందుతారని తెలిపారు. ఎంపికైన వారికి ఉచితంగా ల్యాప్‌టాప్, ఆరు నెలల కాలానికి డేటా సౌకర్యం కల్పిస్తారని, ఒకవేళ ఉన్నత చదువులకు ఆసక్తి చూపితే ఆర్థిక సహాయం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో నెలకు పది వేల రూపాయలు అందించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు ఫొటోలతో పాటు పేరెంట్‌ను వెంట తీసుకుని రావాలని తెలిపారు.